



19వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 25 నవంబర్ 2025 పేజీలు 8





# పంచాయతీ రిజర్వేషన్లు ఖరారు..!

- గెజిట్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్
- బీసీలకు అనూహ్యంగా తగ్గిన స్థానాలు

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 24) : గ్రామ పంచాయతీల్లో రిజర్వేషన్ల లెక్క తేలింది. ఎవరు ఎక్కడ పోటీ చేయాలో ఖరారైంది. కొన్ని రోజులుగా సర్పంచ్ రిజర్వేషన్ల కోసం ఆశావహులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై తీసుకున్న కీలక నిర్ణయం మేరకు డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు రిజర్వేషన్‌లు ఖరారు చేశారు. జిల్లాలో 526 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, 4,668 వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేశారు. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి గజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. కోర్టు ఆదేశాల మేరకు రిజర్వేషన్లు 50 శాతం మించకుండా స్థానాలు ఖరారు చేశారు. అన్ని కేటగిరీల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ల లాటరీ పద్దతిలో కేటాయించారు.

జిల్లాలో ఎనమిది అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నారు. వీటి పరిధిలో మొత్తం 27 మండలాలు ఉండగా అందులో గ్రామీణ మండలాలు 21 ఉన్నాయి. మొత్తం 526 సర్పంచ్ స్థానాలు ఉండగా అందులో ఎస్టీ జనరల్‌కు 49, ఎస్టీ మహిళకు 42, ఎస్సీ జనరల్‌కు 55, ఎస్సీ మహిళకు 51, బీసీ జనరల్‌కు 50, బీసీ మహిళకు 42, జనరల్‌కు 125, జనరల్ మహిళకు 112 రిజర్వు చేశారు. బీసీలకు అనూహ్యంగా స్థానాలు తగ్గాయి. ఆమనగల్లు మండలంలో కనీసం ఒక్క బీసీ స్థానంకు రిజర్వేషన్ దక్కలేదు. అలాగే కడ్తాల్, కొత్తూరు, మంచాల మండలాల్లో బీసీ రిజర్వేషన్ ఒక్కో స్థానానికే పరిమతం

మిగతా 2లో

# మహిళల అభ్యున్నతికి పెద్ద పీట



- పదేళ్లు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం
- అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా కొడంగల్
- కొడంగల్ బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి




కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 24): మహిళల అభ్యున్నతికి ప్రజాపాలన ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. మహిళలు ఆత్మగౌరవంతో జీవించేలా ఉండాలని ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పథకాలను అమలు చేస్తుందన్నారు. సోమవారం కొడంగల్‌లో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి ముందుగా స్థానిక మార్కెట్ యార్డులో హరే రామ, హరే కృష్ణ చారిటబుల్ ట్రస్టు అల్పాహారం కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడి నుంచి కొడంగల్ పట్టణ శివారులోని ఎన్కెపల్లి గేటు వద్ద కొడంగల్ నియోజకవర్గంలోని 312 పాఠశాలల్లో 28వేల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు ముందుకు వచ్చిన అక్షయ పాత్ర కిచెన్ షెడ్డు నిర్మాణానికి మంత్రులు దామోదరరాజనర్సింహా, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి తదితరులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ పేద తల్లి కళ్లల్లో

మిగతా 2లో

# "రెండు ఏళ్లు నరకయాతన... వైన్స్ మళ్లీ వద్దు"




- ఆనంద్ బాగ్ వాసులు
- ఆలయం పక్కనే వైన్స్?
- ప్రజలు ఆగ్రహం
- ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 24):**

మల్కాజిగిరి ఎక్సైజ్ యూనిట్ పరిధిలోని మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్ బాగ్ (హనుమాన్ నగర్ రోడ్) ప్రాంతంలో కొత్తగా వైన్స్ షాపు ఏర్పాటుకు అనుమతి మంజూరు చేయవద్దని ఆ ప్రాంత నివాసులు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇటీవల ఎక్సైజ్ శాఖ ..4 వైన్స్ షాపుల కోసం నిర్వహించిన టెండర్లలో 11 మరియు 17 నంబర్ షాపులు దక్కించుకున్న

మిగతా 2లో

# ఓఆర్‌ఆర్ పై కారులో అగ్ని ప్రమాదం

## సజీవ దహనమైన దుర్గాప్రసాద్



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్, 24):**

ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర అగ్ని ప్రమాదం సోమవారం తెల్లవారుజామున శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శామీర్ పేట ఔటర్ రింగ్ రోడ్డు వద్ద ఒక కారు మంటల్లో కాలిపోతుందనే సమాచారం అందడంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకున్నారు. అయితే అప్పటికే మంటలు విస్తరించడంతో కారు పూర్తిగా అగ్నికి ఆహుతైంది. ఫైర్ ఇంజన్ సిబ్బంది మంటలను ఆర్పిన అనంతరం కారులో డ్రైవర్ సీటులో ఉన్న వ్యక్తి పూర్తిగా దగ్ధమై అస్థిపంజరం

మిగతా 2లో

# సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

2లో

- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



# ఓఆర్ఆర్ పై కారులో అగ్ని ప్రమాదం

## సజీవ దహనమైన దుర్గాప్రసాద్



**మొదటిపేజీ తరువాయి...**

స్థితిలో ఉన్నట్లు గుర్తించారు. సంఘటన స్థలానికి క్లూస్ టీమ్‌ను పిలిపించి సాక్ష్యాలను సేకరించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం మంటల్లో కాలిపోయిన వాహనం ఫోర్డ్ ఎకో స్పోర్ట్ కారు (టీఎస్ 03 ఎఫ్టీ 7688) గా గుర్తించారు. మృతుడు హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం జైగిరి గ్రామానికి చెందిన తల్లపల్లి దుర్గాప్రసాద్ (30) అని పోలీసులు తెలిపారు. ఆయన ఈ-69 డిజిటల్ న్యూస్ చానల్ పార్ట్నర్‌గా ఉన్నట్లు తెలిసింది. వ్యాపార పనిమీద హైదరాబాద్ వచ్చిన దుర్గాప్రసాద్ ఆదివారం రాత్రి మియాపూర్‌లో బంధువుల ఇంట్లో ఉండి, సోమవారం తెల్లవారుజామున ఒంటరిగా కారులో బయలుదేరినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దుండిగల్ వద్ద రింగ్ రోడ్డులోకి ఎక్కిన ఆయన శామీర్ పేట ఎగ్జిట్ దాటి కీసర వైపు వెళ్తున్న దారిలో వాహనాన్ని రోడ్డుకు ఒకవైపు ఆపి విశ్రాంతి తీసుకునే ప్రయత్నంలో ఉండగా, అనుమానాస్పద పరిస్థితుల్లో అగ్ని ప్రమాదం సంభవించినట్టుగా పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు శామీర్ పేట సీఐ శ్రీనాథ్ తెలిపారు.

# సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి



◆ జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 24) :** సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన వినతులను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి 40 ఫిర్యాదులు అందినట్లు చెప్పారు. ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, తహసీల్దారులు, కలెక్టరేట్ సూపరిండెంట్లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కార్మికశాఖ ఆధ్వర్యంలో బీవోసీడబ్ల్యు సామాజిక భద్రత పథకాల కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లాలో పది రోజుల పాటు నిర్వహించనున్న అవగాహన సదస్సులను కార్మికులు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలు పొందటానికి బీవోసీడబ్ల్యు రిజిస్ట్రేషన్ అండ్ రిన్యువల్ తప్పనిసరి అని ఆయన తెలిపారు.

# మహిళల అభ్యున్నతికి పెద్ద పీట

**మొదటిపేజీ తరువాయి...**

ఆనందం చూడాలని సన్న బియ్యం పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామన్నారు. ఆదానీ, అంబానీలతో పోటీ పడేలా సోలార్ ప్లాంట్స్ నిర్వాహణ మహిళలకు అప్పగించినట్లు తెలిపారు. హైటెక్ సిటీ, శిల్పారామంలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేందుకు స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించేందుకు అమెజాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. పిల్లలు గొప్పగా చదువుకుంటేనే మీ జీవితాల్లో మార్పు సాధ్యం అవుతుందన్నారు. అక్షయ పాత్ర ఆధ్వర్యంలో కొడంగల్ నియోజకవ ర్గంలోని 312 ప్రభుత్వ పాఠశాలల్లో 28 వేల మంది విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందిస్తున్నామన్నారు. ఏ విద్యార్థి కూడా ఆకలితో ఇబ్బంది పడకుండా అల్పాహారం అందిస్తున్నట్లు తెలిపారు. అల్పాహారంతో పాటు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు శ్రీకారం చుట్టామన్నారు.

**ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌కు మొదటి ప్రాధాన్యత**

కొడంగల్ నియోజవర్గంలో మెడికల్, వెటర్నరీ, అగ్రి, పారామెడికల్, నర్సింగ్, ఇంజనీరింగ్





కళాశాలలు, ఏటీసీలు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌లు, జూనియర్, డిగ్రీ కళాశాలలు, సైనిక్ స్కూల్ మంజూర్ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి గొప్ప చదువుల కోసం కొడంగల్‌కు వెళ్లాల్సి అనే విధంగా కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతాం అన్నారు. రాబోయే 16 నెలల్లో అంతర్జాతీయ స్థాయి ఎడ్యుకేషన్ హబ్‌గా కొడంగల్‌ను మార్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

**లిఫ్ట్ ఇరిగేషన్ కోసం స్వచ్ఛందంగా భూములు**

కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం రైతులు స్వచ్ఛందంగా భూములు ఇస్తున్నారన్నారు. మూడేళ్లల్లో ప్రాజెక్టు పూర్తి చేసి కొడంగల్‌ను సస్యశ్యామలం చేస్తామన్నారు. అదే విధంగా లగచర్ల పారిశ్రామిక వాడను అంతర్జాతీయ పారిశ్రామిక వాడగా తీర్చిదిద్దుతాం అన్నారు. త్వరలోనే కొడంగల్ ప్రజలు రైతు కూల వినబోతున్నారన్నారు. రైల్వేలైన్‌తో కొడంగల్ 70 ఏళ్ల కల నెరవేరబోతుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం కొడంగల్ నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి వ్యక్తులను ఎన్నుకోవాలన్నారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సారె ఇందిరమ్మ చీరలను అధికారులు ప్రతీ ఒక్కరికీ అందేలా చూడాలన్నారు. పదేళ్లు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం అధికారంలో ఉంటుందన్నారు. రాజకీయాలకతీతంగా ప్రతీ ఒక్కరూ కొడంగల్ అభివృద్ధికి సహకరించాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ రిజర్వేషన్లు ఖరారు..!




**మొదటిపేజీ తరువాయి...**

చేశారు. బీసీ జనాభా ఉన్న చోట కూడా బీసీలకు అవకాశం దక్కలేదు. ఇదిలా ఉండగా జిల్లాలోని 526 గ్రామ పంచాయతీల్లో మొత్తం 4,668 వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేశారు. అందులో వంద శాతం ఎస్టీ జనాభా ఉన్న 238 వార్డు స్థానాలను ఎస్టీలకు కేటాయించారు. ఎస్టీ మహిళకు 106 స్థానాలు రిజర్వే చేశారు. ఎస్టీ మహిళ/పురుషులు ఎవరైన పోటీ చేసుకునేందుకు 153, ఎస్సీ మహిళకు 378, ఎస్టీ మహిళ/పురుషులు పోటీ చేసుకునేందుకు 522, బీసీ మహిళకు 379, బీసీ మహిళ/పురుషులు 549, జనరల్ మహిళ కు 983, జనరల్ మహిళ/పురుషులు 1,122 రిజర్వ్ చేశారు.

**సర్పంచ్ రిజర్వేషన్లు ఇలా..**

| | |
|---|---|
| గ్రామీణ మండలాలు | 21 |
| సర్పంచ్ స్థానాలు | 526 |
| ఎస్టీ జనరల్ | 49 |
| ఎస్టీ మహిళ | 42 |
| ఎస్సీ జనరల్ | 55 |
| ఎస్సీ మహిళ | 51 |
| బీసీ జనరల్ | 50 |
| బీసీ మహిళ | 42 |
| జనరల్ | 125 |
| జనరల్ మహిళ | 112 |

**వార్డుల రిజర్వేషన్ల వివరాలు..**

| | |
|---|---|
| మొత్తం వార్డు స్థానాలు | 4,668 |
| 100 శాతం ఎస్టీ జీపీలు | 238 |
| ఎస్టీ మహిళ | 106 |
| ఎస్టీ మహిళ/పురుషులు | 153 |
| ఎస్సీ మహిళ | 378 |
| ఎస్టీ మహిళ/పురుషులు | 522 |
| బీసీ మహిళ | 379 |
| బీసీ మహిళ/పురుషులు | 549 |
| జనరల్ మహిళ | 983 |
| జనరల్ మహిళ/పురుషులు | 1122 |

# "రెండు ఏళ్లు నరకయాతన...వైన్స్ మళ్లీ వద్దు"

**మొదటిపేజీ తరువాయి...**

నిర్వాహకులు ఆనంద్ బాగ్‌లో వైన్స్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నారని, అటువంటి అనుమతులను నియంత్రించాలని కాలనీ వాసులు కోరారు. గత టెండర్‌లో అదే కాలనీలో వైన్స్ నడిపి న నిర్వాహకులు అధికారులను మచ్చిక చేసుకొని రెండు సంవత్సరాల పాటు వైన్స్ నిర్వహించడంతో ఎన్నో చెప్పలేని ఇబ్బందులు ఎదుర్కొన్నామని నివాసులు తెలిపారు. అలాంటి పరిస్థితి మళ్లీ పునరావృతం కాకుండా మాకు న్యాయం చేయాలని ప్రజావాణిలో కలెక్టర్‌ను ప్రాధేయపడ్డారు.

**నిబంధనలకు విరుద్ధం – ప్రజల ఆరోపణ:**

వైన్స్ ఏర్పాటుచేయబోయే స్థలం నుండి సుమారు 100 మీటర్ల దూరంలోనే సాయిబాబా ఆలయం ఉండటంతో ఇది ఎక్సైజ్ నిబంధనలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు. అయితే ఆలయం ఎండోమెంట్స్ శాఖలో నమోదు కాలేదనే కారణంతో నిబంధనలు వర్తించవని అధికారులు చెబుతున్నందుకు కాలనీ వాసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, అగ్నిమాపక శాఖ నిబంధనలు పాటించకుండా, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అనుమతులను ఉల్లంఘించి నిర్మించిన భవనాన్ని వైన్స్ కోసం వినియోగిస్తున్నారని వారు ఆరోపించారు. పర్మిట్ రూమ్ పార్కింగ్ లేకపోవడం వల్ల రాకపోకలు తీవ్రంగా అంతరాయం కలిగిస్తున్నాయని, ట్రాఫిక్ నిలిచిపోతోందని వాపోయారు. చిన్న స్థలంలో నాలుగు అంతస్తుల భవనం నిర్మించి, పార్కింగ్ కోసం వదిలివ్వాల్సిన గ్రౌండ్ ఫ్లోర్‌ను అక్రమంగా వైన్స్‌గా ఉపయోగిస్తు న్నారని నివాసులు తెలిపారు. దీంతో వాహనాలు రోడ్డుపైనే నిలిపి మద్యం సేవించడం వల్ల కాలనీలో రాకపోకలు పూర్తిగా అస్తవ్యస్తమవుతున్నాయని అన్నారు.

**సామాజిక సమస్యలు – భద్రతా ఇబ్బందులు:**

ప్రతిరోజూ రాత్రి వేళల్లో గొడవలు, అరుపులు, రోడ్డుపైనే మద్యం సేవించడం, బాటిల్స్ పగలగొ ట్టడం, ఉమ్మి, గుట్కా చెత్త వేయడం, మహిళలపై అసభ్య పదజాలం వాడటం వంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయని వివరించారు. దీనివల్ల మహిళలు, చిన్నపిల్లలు రాత్రివేళ బయటకు రావడానికి కూడా భయపడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.

**వ్యాపార నష్టం:**

వైన్స్ కారణంగా పరిసరంలోని వ్యాపారాలు 30%-%40 శాతం వరకు పడిపోయి, షాపు రెంట్లు తగ్గిపోయాయని, వ్యాపారులు తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్నారని చెప్పారు.

**అధికారుల నిర్లక్ష్యం:**

భవనం వైన్స్ అనుమతికి అనర్హమైనదని తెలిసినా, కొంతమంది అధికారులు ప్రలోభాలకు లోనై ప్రజల అభ్యంతరాలను పట్టించుకోవడం లేదని నివాసులు ఆరోపించారు. సమస్యను క్షేత్రస్థాయి విచారణ చేసి కాలనీ వాసులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

ప్రజావాణిలో వై.మాధవసుదన్, రమేష్, యండీ.యూసుఫ్, అశోక్‌కుమార్, వెంకటేశ్, వై.వాసుదేవరెడ్డి తదితరులు ఫిర్యాదు చేశారు.

# పేదల ఆరోగ్య భద్రతకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా..

## డీసీసీ ప్రెసిడెంట్ తోటకూర వజ్రేష్ యాదవ్



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్, 24)**

పేదల ఆరోగ్య భద్రత కోసం సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇస్తున్నారని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు. అలియాబాద్ మున్సిపాలిటీకి చెందిన మజీద్‌పూర్ గ్రామ వాసి కోరబోయిన వెంకటేష్‌కు రూ.60 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు, మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కొల్తూరు గ్రామానికి చెందిన బైండ్ల ఆంజనేయులకు రూ.43,500 చెక్కులు సోమవారం లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,..

ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ఎవరూ వైద్య ఖర్చుల కోసం ఇబ్బంది పడకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని వజ్రేష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్, దోసకాయల వెంకటేష్, మాజీ వైస్ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, అలియాబాద్ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి, కొల్తూర్ మాజీ ఉపసర్పంచ్ జైపాల్ రెడ్డి, నాయకులు అనంతరెడ్డి, నల్ల యాదగిరి, తుంకి వెంకటేష్, నరసింహ, అనంతరెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 'గెలుపే మా లక్ష్యం' : వజ్రేష్ యాదవ్ బాధ్యతల స్వీకరణ

- ఓబీసీ విభాగం నుంచి సంపూర్ణ మద్దతు హామీ
- శుభాకాంక్షలు తెలిపిన రవి ముదిరాజ్

**మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్,24)**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తోటకూర వజ్రేష్ యాదవ్ ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం అధ్యక్షుడు జి. రవి ముదిరాజ్ సోమవారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా రవి ముదిరాజ్ మాట్లాడుతూ,.. "జిల్లాలో కాంగ్రెస్ పతాకాన్ని తిరిగి ఎగురవేయడమే మా లక్ష్యం. వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కొత్త ఊపిరిని పొందనుంది. ప్రజా సమస్యలు, కార్యకర్తల ఐక్యత, గ్రామ స్థాయి బలోపేతం దిశగా కలిసి ముందుకు సాగుతాం. ఓబీసీ విభాగం తరఫున సంపూర్ణ సహకారం అందిస్తాము" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ విభాగం కోఆర్డినేటర్ పవన్ గౌడ్,



బోడుప్పల్ ఓబీసీ అధ్యక్షులు ఐలేష్ యాదవ్, ఐఎన్‌టీయూసీ జిల్లా మాజీ అధ్యక్షులు శేఖర్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు నవీన్ ముదిరాజ్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మహిళా అధ్యక్షులు అది లక్ష్మి, ఓబీసీ నాయకులు భిక్షపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి, దొడ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రావల్‌కోల్ గ్రామంలో బ్రేక్ కట్టలు వేయాలని డిమాండ్..

## ● సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయానికి వినతి పత్రం

**మేడ్చల్, మేజర్ న్యూస్(నవంబర్, 24):**

ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రావల్‌కోల్ గ్రామంలో ప్రతిరోజు వందల సంఖ్యలో భారీ వాహనాలు ఓవర్‌స్పీడ్‌తో ప్రయాణించడం వల్ల ప్రమాదాల సందేహం పెరిగిపోతోందని, గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని సీపీఎం పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద స్పీడ్ బ్రేకులు ఏర్పాటు చేయాల్సిందిగా సీపీఎం పార్టీ మేడ్చల్ మండల కార్యదర్శి ఎం. నరేష్ మున్సిపల్ మేనేజర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు.




ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ,..

"రావల్‌కోల్ గ్రామంలోని పోచమ్మగుడి నుండి ఏడుగుళ్ళు వరకు ఒక్క బ్రేక్ కట్ట కూడా లేదు. దీంతో టిప్పర్లు, లారీలు, ఇతర వాహనాలు అత్యంత వేగంతో దూసుకుపోతున్నాయి. ప్రమాదాలు జరుగే అవకాశం ఎక్కువగా ఉండడం వల్ల ప్రజలు భయాందోళనలో ఉన్నారు. కాబట్టి ప్రాణాలను కాపాడేందుకు అవసరమైనన్ని బ్రేక్ కట్టలను వెంటనే ఏర్పాటు చేయాలి" అని కోరారు.

అదేవిధంగా ఏడుగుళ్ళ దగ్గర సీసీ రోడ్డు %-% బీటీ రోడ్డు కలిసే ప్రాంతంలో సీసీ రోడ్డు ఎత్తులో ఉండగా బీటీ రోడ్డు లోతులో ఉండటం వలన వాహనాలు ఒక్కసారిగా ఎగిరి కింద పడే పరిస్థితి ఏర్పడుతోందని, ఇక్కడ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించేందుకు బీటీ రోడ్డును సీసీ రోడ్డుతో సమాన స్థాయిలో లెవెలింగ్ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ మేనేజర్ మాట్లాడుతూ,.. "ఈ సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం చేస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మేడ్చల్ మండల నాయకులు డి. నర్సింగ్ రావు, కొమురయ్య, పూజ, హాకీం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి...

## గ్రామ గ్రామాన పండుగల ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 24)**మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్, కామునిపల్లి, పీరంపల్లి, కుల్కచర్ల, అంతారం, పుట్టాపహాడ్, కుసుమసముద్రం బండవెల్లికిచర్ల తదితర గ్రామాలలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ నాయక్, ఏపీఎం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి, మండల ప్రధాన




మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న నాయకులు

కార్యదర్శి గోపాల్ నాయక్, కుల్కచర్ల పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, నాయకులు కదుమూరి రాంరెడ్డి, మోత్కూర్ వెంకటేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు పెద్దపీట...

## దోమ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పి.రాఘవేందర్ రెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 24):మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని దోమ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి.రాఘవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలోని ఊటుపల్లి గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తుందని అన్నారు. మహిళా సంక్షేమ దయంగా అనేక పథకాలను ప్రవేశపెట్టే అమలు చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలను ప్రవేశపెట్టి మహిళా ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దోమ మండల ఆత్మ డైరెక్టర్ మాధవి, ఐకెపి సిసి నారాయణ, గ్రామ మహిళా సంగం అధ్యక్షురాలు రాధ, వివోఎ మునెమ్మ, గ్రామస్తులు బండి శ్రీనివాస్, రాజు, గోపాల్, బాలయ్య,చెన్నయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురం యస్సీ వసతి గృహం

# విద్యార్థులకు పికినిక్

## : వార్డెన్ తుల్జారాం



వనభోజనం చేస్తున్న విద్యార్థులు

**మర్పల్లి మేజర్‌న్యూస్ (నవంబర్24)** విద్యతో పాటు విద్యార్థులకు మానసికొల్లాసం కలుగాలంటే ఆటపాటలు, వివహార యాత్రలు,వనభోజనాలు వంటివి ఏర్పాటు చేస్తేవిద్యార్థులు చురుగా ఉంటారనీ సిరిపురం వసతిగృహం సంక్షేమాధికారి జి.తుల్జారాంగౌడ్ అన్నారు.మండలంలోని సిరిపురం వసతి గృహం విద్యార్థులకు వనభోజనకార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు సిరిపురం శివాలయంలో ఉదయమే విద్యార్థులతో వెళ్లి భోజనం ఏర్పాటు చేసివారకి ఆటలు,పాటలు కార్యక్రమన్ని నిర్వహించినట్లు వార్డెన్ తెలిపారు.ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఇలాంటి కార్యకర్మన్ని ఏర్పాటు చెస్తున్నట్లు ఆయన తెలిపారు ఒకపాఠశాల వరకే ఉంచకుండా విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగాలంటే ఇలాంటి కార్యక్రమాలు చేయాలని ఆయన సూచించారు. అవసరమైతే చివరి సంవత్సరంలో విహారయాత్రలు సైతం నిర్వహిస్తామనీ తెలిపారు.



శివాలయంలో విద్యార్థులు

# అభివృద్ధి పనులను పరిశీలించిన బిజెఎంసి కమిషనర్

గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 24)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ లో చేపడుతున్న సెంట్రల్ మీడియన్ అభివృద్ధి పనులను సోమవారం అధికారులతో కలిసి పరిశీలించిన బి జె ఎం సి కమిషనర్ శరత్ చంద్ర. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అభివృద్ధి పనులలో స్థానికుల సహకారం ఎంతో అవసరమని అన్నారు. రోడ్డుకు మధ్యలో సెంట్రల్ మీడియన్ ఏర్పాటు చేయడం వలన పచ్చదనంతో పాటు వాయు కాలుష్యం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఇ ఇ యాదయ్య, ఏ ఇ ఇ రాజు కుమార్, టి పి ఎస్ రాకేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# 18 సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళ పొదుపు సంఘంలో చేరాలి



- డీఆర్డీవో పిడీ డి.శ్రీలత
- అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర
- ఏఎంసీ చైర్మన్ సబావత్ కృష్ణ నాయక్

కందుకూరు, మేజర్న్యూస్ ( నవంబర్ 24)18 సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళా స్వయం సహాయక సంఘంలో చేరాలని డీఆర్డీవో పిడీ డి.శ్రీలత సూచించారు. సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏపీయం నరేందర్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పీడీ, ఏఎంసీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ యాదయ్య, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్లు ముఖ్య అతిథులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పీడీ మాట్లాడుతూ... మండలంలోని 1432 మహిళా సంఘాలలో 14817 మంది సభ్యులు ఉన్నారని పేర్కొన్నారు.మండలంలోని గ్రామాలలో ఇందిరమ్మ చీరలు వీవోల ఆధ్వర్యంలో చీరల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎవరు నిరాశ చెందవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి చీర ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రతి మహిళ ఆర్థిక స్వావలంబన జరగాలని మండలంలో ఈ సంవత్సరం 582 సంఘాలకు 42 కోట్ల రూపాయలు ఋణాలుగా ఇవ్వడం జరిగిందని పిడీ పేర్కొన్నారు. కృష్ణ నాయక్ మాట్లాడుతూ...



సీఎం రేవంత్రెడ్డి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరల పంపిణీ చేస్తామని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో సరిత,డీపీఎం యాదయ్య, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎస్.శోభ, సీసీలు, వీవోఏలు,సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో సీసీ రోడ్డు ప్రారంభం



కందుకూరు, మేజర్న్యూస్(నవంబర్ 24): ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి నిధులు 5 లక్షల రూపాయలతో సీసీరోడ్డుకు శంకుస్థాపన చేశారు. సోమవారం మండలంలోని చిప్పలపల్లిలోని ఎస్ఆర్ నగర్ కాలనీలో ఎంపీ కోటా నుండి మంజూరైన నిధులతో పంచాయతీ కార్యదర్శి పొల్కం శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు అంబటి యాదగిరి, పడకంటి కుమార్లతో కలిసి ప్రా రం భిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి నిధులు కేటా యించిన ఎంపీ కొండాకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మామిళ్ల మల్లేష్, అంబటి కృష్ణ, బూత్ అధ్యక్షుడు సామనేటి బాల్రాజ్, మామిళ్ల ప్రవీణ్, రాజు, శ్రీశైలం, బేగ రి శ్రీనివాస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**లయన్స్ క్లబ్ కార్యదర్శి తీగల జగదీశ్వర్రెడ్డి**



కందుకూరు, మేజర్న్యూస్( నవంబర్24): లయన్స్ క్లబ్ ఆఫ్ కందుకూరు, ఆమనగల్లు, హైద్రాబాద్ బాలాజీ నగర్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత మెగా వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ కార్యదర్శి తీగల జగదీశ్వర్రెడ్డి కోరారు. సోమవారం ఆయన పత్రిక ప్రకటనతో తెలుపుతూ.. మంగళవారం మండలంలోని తిమ్మాపూర్లో గంగాపురం వెంకట రాజిరెడ్డి స్మారక ఉచిత వైద్య శిభిరం ఉదయం 9 గంటలకు శ్రీశ్రీ లతిత శివరాజమాంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో జరుగుతుందని జగదీశ్వర్రెడ్డి పేర్కొన్నారు.ఇట్టి శిభిరంలో జనరల్ వైద్య, గుండె సంబంధ వ్యాధుల వైద్యం, కంటి, దంత, చెవి, ముక్కు, గొంతు, ఎముకలు,కీళ్ల నొప్పులు వంటి వైద్యం ప్రత్యేక వైద్యుల చేత చికిత్సలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమీప మండల ప్రజానికం, మండలంలోని పలు గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలుచేస్తున్న కసిరెడ్డి

- కొల్కులపల్లిలో రెండో విడతగా **50** ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ఎమ్మెల్యే కసిరెడ్డి హామి
- తన అభ్యర్థన మేరకు అర్హుల జాబితా సమర్పించాలని ఎమ్మెల్యే సూచించినట్లు వెల్లడించిన ఏఎమ్సి మాజీ చైర్మన్ భట్టు కిషన్రెడ్డి



మాడ్గుల, మేజర్న్యూస్ (నవంబర్ 24):మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామపంచాయతిని పూరిగుడిసెలు లేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషిచేస్తున్నట్లు ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్కమిటి మాజీ చైర్మన్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధక్షులు భట్టు కిషన్రెడ్డి తెలిపారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను పారదర్శకంగా అర్హులందరికి అందేలా ప్రత్యేక చొరవచూపుతున్న ఘనత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు ఏఎమ్సి మాజీ చైర్మన్ భట్టు కిషన్రెడ్డి మేజర్న్యూస్తో మాట్లాడుతూ మాడ్గుల మండల నిరుపేదలందరికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసిన ఎమ్మెల్యే కసిరెడ్డిని సోమవారం హైద్రాబాద్లోని తన నివాసంలో కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్రెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇండ్లపథకం రెండో విడతలో కొల్కులపల్లి గ్రామపంచాయతికి 50 ఇండ్లు మంజూరుచేయాలని విన్నపించగా సానుకూలంగా స్పందించిన ఆయన అర్హుల జాబితా సమర్పించాలని, పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామి ఇచ్చినట్లు వెల్లడించారు. నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు హామి ఇచ్చిన ఎమ్మెల్యే కసిరెడ్డికి మండల ప్రజలు, కొల్కులపల్లి గ్రామస్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బికెఆర్ వివరించారు.

# ప్రభుత్వ వైఫల్యంతోనే పరువు హత్య

- ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి
- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్కుమార్

షాద్నగర్, మేజర్న్యూస్ (నవంబరు 24): ఇంత పోలీసు వ్యవస్థ ఉండి ప్రణాళికా బద్ధంగా హత్య జరుగుతుంటే అడ్డుకోలేక పోవడం పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్కుమార్ మండిపడ్డారు. సోమవారం ఫరూఖ్నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో ఇటీవల హత్యకు గురైన ఎర్ర రాజశేఖర్ కుటుంబ సభ్యులను స్థానిక నాయకులతో కలిసి ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎక్కడ ఏ సంగటన జరిగినా బహుజన వర్గాలే చితిలమవుతున్నాయని వారి రక్షణకు ప్రత్యేక దళాలను ఏర్పాటు చేయడంతో పాటుగా పేదలకు ఆయదాలు ఇచ్చి వారి ప్రాణాలు కాపాడుకునేందుకు లైసెన్సులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బహుజనులను రక్షించడం చేతగాకపోతే ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలన్నారు. ఎర్ర రాజశేఖర్ హత్యలో పోలీసుల వైఫల్యం నిండుగా కనిపిస్తుందని ముందుగా వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ జరపాలన్నారు. పేదలు న్యాయం కోసం స్టేషన్కు వెలితే పిఎస్ఐ శ్రీకాంత్, ఏఎస్ఐ శ్రీరాములు మృతుడితో పాటు అతని కుటుంబసభ్యుల పట్ల ప్రవర్తించిన తీరు శోచనీయమన్నారు. గతంలో కేసిఆర్ సీఎంగా ఉన్నప్పుడు మరియమ్మ హత్య కేసులో పోలీసులపై కఠిన చర్యలు తీసుకున్నారని గుర్తుచేశారు. అత్యంత దారుణంగా సంఘటన జరిగితే సంబందిత శాఖ మంత్రులైన అడ్లూరి లక్ష్మన్, డిప్యూటి సీఎం బట్టివిక్రమార్క, మంత్రి




దామోదర రాజనర్సింహ్మా బాధిత కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదన్నారు. డెక్కన్ సిమెంటు వ్యవహారంలో గన్నులు పెట్టి బయపెట్టిన రోహన్ రెడ్డి లాంటి వారిని కాపాడి మంత్రి కొండా సురేఖ ఇంటికి అర్ధరాత్రి పోలీసులు పంపిన ముఖ్యమంత్రి ఈ సంఘటనపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం సంఘటనలు జరిగినపుడు చెక్లు ఇచ్చి చేతులు దులుపుకుంటే కాదని దిశా తరహాలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 24)నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి ఎంఎల్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న స్వాములకు దైవచింతన తోపాటు మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ చారి గురుస్వామి, సాయి కిషోర్ యాదవ్, గణేష్ చారి, సుధాకర్, మన్మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శంకర్, కృపాకర్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్దే భారతీయ జనతా పార్టీ లక్ష్యం...



పెద్దేముల్ మండల మంబాపూర్‌లో మాట్లాడుతున్న ఎంపీ కోండ విశ్వేశ్వర్‌రెడ్డి

- రాష్ట్రంలో కాంగ్రెస్- బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు అయ్యాయి.
- మంబాపూర్‌లో 30 అడుగుల జెండా అవిష్కరించిన
- చేవేళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః** భారత ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం దేశాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుందని చేవేళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో తాండూరు- హైద్రాబాద్ ప్రధాన రహదారి మంబాపూర్ చౌరస్తాలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పరి రమేష్‌కుమాం తో కలసి 30 అడుగుల బీజేపీ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ నరేంద్ర మోడి పాలనలో దేశంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పథకాలు కూడ అమలు చేయడం జరిగిందన్నారు.భారతీయ జనతా పార్టీ ఏర్పడిన తరువాత 2014 నాటి నుండి దేశంలోని అట్టడుగున ఉన్న ప్రజలు పేదరికం నుండి భయటకు తీసుకోచ్చిన ఘనత నరేంద్ర మోడి పాలన అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చె నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేర్లు మార్చి పథకాలు అమలు చేస్తుందని తెలియచేవారు.దానికి నిదర్శనం ఇందిరమ్మ ఇండ్లు అన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ రాష్ట్రాన్ని దివాల తీసిదన్నారు.రాష్ట్రంలో మరియు వికారాబాద్ జిల్లాల్లో జరుగుతున్న నూతన రోడ్ల పనులన్ని కేంద్ర ప్రభుత్వ నిధులతో పనులు జరుగుతున్నాయన్నారు. బీజేపీ ప్రభుత్వం వల్లె గ్రామీణ రైతులు బతుకుతున్నారని సంచలన వాఖ్యలు చేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రం వరకు ఎంఎంటీఎస్ రైలును పోడగించడానికి కేంద్ర ప్రభుత్వం 50శాతం నిధులు కేటాయించడానికి సిద్దంగా ఉందన్నారు. కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలకు సంత్సంబదాలు ఉండటం వల్లే ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటిన కాలేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణంలో అవక తవకలు జరిపి ప్రభుత్వ సోమ్ము కాదు అంటు కేసీఆర్, హరీష్‌రావులపై ఇప్పటి వరకు ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం దీనికి నిదర్శన మని ఆరోపణ చేశాడు.రాబోవు స్థానికి ఎన్నికల్లో వార్డు సభ్యుడు నుండి సర్పంచ్ వరకు అన్ని గ్రామాలల్లో భారతీయ జనతా పార్టీ పోటి చేస్తుందన్నారు. రాబోవు రోజుల్లో బీజేపీ పార్టీ జెండాను తాండూరుల్లో ఎగురవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కరుణం ప్రహ్లదరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్‌కుమార్, దిశా కమిటి సభ్యుడు వడ్ల నందు, లలీత, బాలేశ్వర్‌గుప్తా, సాహు శ్రీలత, బంటారం లావణ్య, రజినికాంత్, సంధీఫ్‌కుమార్, వీరూశం, శ్రీధర్‌రెడ్డి, నాగారం మల్లెశం, నరోత్తంరెడ్డి, శాంత్‌కుమార్, కృష్ణ ముదిరాజ్, బోప్పి శ్రీహరి, హరిష్ గౌడ్, రాంచెందర్, శంకర్‌జీ, ప్రదీఫ్, మల్లు, నరేష్‌తో పాటు పలు గ్రామాల నాయకులు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలో చెంచుల సోంతింటి కళ సహకారమవుతుంది



- చైతన్యనగర్‌లో ఇందిరమ్మ మోడల్ కాలని పనులు ప్రారంభం చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః** ఇందిరమ్మ రాజ్యంలో చెంచుల సోంతింటి కళ నెరవేర బోతుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల చైతన్యనగర్‌లో ఇందిరమ్మ మోడల్ కాలని నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ చైతన్యనగర్ (చెంచులు) కుటుంబాలకు అన్ని వసతులు కల్పించాలన్న ఎద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి ప్రత్యేక చోరువతో ప్రత్యేక కాలనిని నిర్మించడం జరుగుతుందన్నారు. తాండూరు నియోజక వర్గంలోని చెంచు కుటుంబాలకు మొదటి విడుతలో 177 ఇందిరమ్మ ఇండ్లు మంజురయ్యాయన్నారు.పెద్దేముల్ మండల చైతన్యనగర్‌కు - 163 ఇండ్లు, బషీరాబాద్ మండలంలోని నీళ్లపల్లి గ్రామానికి 14 ఇండ్లు మంజురయ్యాయని ఎమ్మెల్యే తెలియచేశాడు.ప్రభుత్వం వారికి స్థలం ఇచ్చి రూ.5లక్షల రుపాయలు ఇంటి నిర్మాణం పనులకు మంజురు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజయ్య, వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్, ఎంపీడీఓ రతన్‌సింగ్, జిల్లా యువ నాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, తట్టెపల్లి పీఏసీఎస్ డైరక్టర్ ఉప్పరి మల్లెశం, తాండూరు ఏ-బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు, మైనార్టీ సెల్ నాయకులు రియాజ్,మారేపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొమ్ము గోపాల్‌రెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు దాసరి నర్సిములుతో పాటు పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గోన్నారు.





# నేస్తమా నిన్ను మరువం?

- స్నేహితుని కుటుంబానికి రూ.64 వేల సహాయం



**కీసర, మేజర్ న్యూస్,(నవంబర్ 24):** కష్టాల్లో ఉన్న స్నేహితుడి కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక సహాయం చేసి వారి మానవత్వం చాటుకున్నారు. కీసర మండలం దమ్మాయి గూడకి చెందిన బాల బోయిన బాలయ్య (40) ఇటీవల విద్యుత్ షాక్‌కి గురై మరణించాడు. చిన్ననాటి నుండి కలసి తిగిరిన స్నేహాన్ని మరువని తోటి పదో తరగతి 2001-2002 బ్యాచ్ స్నేహితులు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఆర్థిక ఇబ్బందుల్లో తోటి మిత్రుడు ఉండటం ఆకాలంగా దూరం కావడంపై స్పందించారు. స్నేహితులందరూ కలిసి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు వచ్చి అతని భార్య సంతోషిని పరామర్శించి 64వేల ఆర్థిక సాయం అందజేశారు. మానవత్వంతో చేసిన సహాయంకు స్నేహమంటే ఇదేరా అని నిరూపించారు తోటి స్నేహితులు.

## గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా పోషక ఆహారాలు తీసుకోవాలి...

### మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్



ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న మండల వైద్యాధికారి

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 24)** గర్భిణీ స్త్రీలు పోషక ఆహారాలు తీసుకోవడం ద్వారా తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం కుల్కచర్ల మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 30 మంది గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోషక ఆహారాలు తీసుకోవడం ద్వారా గర్భంలో ఉన్న బిడ్డ ఆరోగ్యానికి మేలు చేస్తుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి సోమ, శుక్రవారలలో ఆంటెనాటల్ చెకప్స్ చేయడం జరుగుతుందనీ అదే విధంగా రక్తపరీక్షలు కూడా చేయడం జరుగుతుందనీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ అన్నారు.

## ఆలయాల భూములు కబ్జా చేస్తే చర్యలు..

### దేవాదాయ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనిత



**పూడూర్, మేజర్ న్యూస్, (నవంబర్ 24):** ఆలయాల భూములను ఎవరైనా కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దేవాదయ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనిత పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని చెన్గోముల్ గ్రామ సర్వే నంబర్ 48 లో 14.21 ఎకరాల భూమి కబ్జాకు గురైన విషయం తెలిసిందే,కబ్జాకు గురైన భూమిని దేవాదాయ శాఖ తాసిల్దార్ హరిత, రంగారెడ్డి జిల్లా సహాయక కమిషనర్ చంద్రశేఖర్, దేవాదాయ శాఖ ఈవో నరేందర్ పరిశీలకులు మోహన్ రెడ్డిలతో కలిసి క్షేత్రస్థాయిలో భూ పరిశీలన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి ఆలయాల భూములు కాజేయాలని ప్రయత్నిస్తే శిక్ష అర్హులు అవుతారని సూచించారు. దేవాలయాలకు సంబంధించిన భూములను కాపాడడం మన ధర్మం అని తెలిపారు. ఆలయాల భూముల జోలికి వస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సుధాకర్ గౌడ్, యాదగిరి గౌడ్ ,నవీన్, నర్సింలు, మనోహర్ గౌడ్, మహేందర్ గౌడ్ ,రాకేష్ గౌడ్, నరేందర్, విజయ్ కుమార్, అవినాష్ ,తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ : కేశంపేట సీఐ నరహరి

కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 24): గ్రామాల్లో సీసీ కెమెరాల ద్వారా నేరాలను నియంత్రించవచ్చని కేశంపేట సీఐ నరహరి అన్నారు. మండలంలోని నిర్దవెల్లి ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థి కమ్మరి రవికుమార్ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం వల్ల అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా వీలు ఉంటుందన్నారు. ప్రతి పౌరుడు సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు తమ వంతు భాధ్యతగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు కరుణాకర్‌గౌడ్, లత, నిర్మల, అరుణకుమారి, సుజన, భూదేవి, కానిస్టేబుల్ అశోక్‌రెడ్డి, గ్రామస్తులు శ్రీశైలం, ముత్యాలు, ఖాజాపాష, ఆకుల రామకృష్ణ, సిల్వేరు చంద్ర, మునీర్, జంగయ్య, యాదయ్య, పురుషోత్తం, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# కులమత వివక్షత లేని రాజ్యం స్థాపిద్దాం

- జైల్లో ఉండగానే విచారణ పూర్తి కావాలి
- ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకుడు డా. మందకృష్ణ మాదిగ
- ఎల్లంపల్లిలో బాధిత కుటుంబానికి పరామర్శ








షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 24): కుల మత వివక్షత లేని రాజ్యాన్ని స్థాపించే విదంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, భగవంతుడే కులాలను విశ్వసించకుండా వివాహమాడినపుడు సమాజంలో కులవివక్ష ఎందుకు వచ్చిందని ఎమ్మార్పిస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ డాక్టర్ మందకృష్ణ మాదిగ ఘాటుగా స్పందించారు. సోమవారం ఫరూక్‌నగర్ మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామంలో ఇటీవలే పరువు హత్యకు గురైన ఎర్ర రాజశేఖర్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ముందుగా హత్యకు గురైన రాజశేఖర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్బంగా హత్యకు దారితీసిన పరిస్థితులను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్లంపల్లి గ్రామంలో దళితుడు ఎర్ర రాజశేఖర్ సోదరుడు యాదవ కులానికి చెందిన అమ్మాయిని ప్రేమించిన కారణ ంగా అమ్మాయి తండ్రి వెంకటేశ్ ఘాతుకానికి పాల్పడ్డాడన్నారు. నిందితుడు వెంకటేశ్‌కు యాదవకుల దైవం అయిన శ్రీకృష్ణుడి గురించి తెలియదా అని ప్రశ్నించారు. సమాజంలో పెట్రేగిపోతున్న కులవివక్ష గురించి హిందూ దర్మ రక్షకులు, సనాతన దర్మాన్ని కాపాడేవారు ముందుకు రావాలన్నారు. భగవంతుడు సమాజంలో అందరినీ సమానంగా చూస్తాడని, కుల మతాల వారిగా వర్గీకరించి చూడడన్నారు. కులవివక్ష అనేది కరోనా మహమ్మారి కంటే ప్రమాదభరితమైనదన్నారు. కరోనా మహ మ్మారిని తరిమి కొట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికాబద్దంగా ఎలా వ్యవహరించారో, ప్రత్యేక బడ్జెట్ పెట్టి అధికార యంత్రాగాన్ని ఏ విదంగా అయితే అప్రమత్తం చేశారో అదే విదంగా కుల వివక్ష కోసం చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇది వెంటనే పోదని కానీ ప్రణాళికాబద్దంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో మంచి ఫలితాలు ఉంటాయన్నారు.

ఎర్ర రాజశేఖర్ హత్య విషయంలో నిందితులను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపిన పోలీసులను ప్రత్యేకంగా అభినందించారు. నిందితులకు బెయిల్ రాకముందే విచారణ పూర్తి చేసి తగిన శిక్ష పడేలా చర్య తీసుకోవాలన్నారు. ఎస్సి ఎస్టి కమీషన్ వెంటనే స్పందించి రాజశేఖర్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియాతో పాటుగా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఈ విషయమై ఎస్సి ఎస్టి కమీషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్యతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నర్సింహ్మా మాదిగ, కాంగ్రెస్ దళిత విభాగం నాయకులు జాంగారి రవి, బీఎస్పి నేత దొడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాభివృద్ధి

–ముడిమ్యాల సొసైటీ చైర్మెన్ ప్రతాప్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 24)ః ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ డ అన్నారు. ముడిమ్యాల గ్రామం నుండి మల్కాపూర్ వరకు రూ. 3కోట్ల70లక్షలతో బీటీ రోడ్డు పనులను సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్ల అభివృద్ధికి అధిక నిధులు మంజూరవుతున్నాయని, ఎమ్మెల్యే కాలె యాదయ్య చొరవతో గ్రామాభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముడిమ్యాల–మల్కాపూర్ రోడ్డు పూర్తయితే రెండు గ్రామాల ప్రజలకు రాకపోకలు సాగించేందుకు సూలువుగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో డీఈ గణేష్, ఏఈ ప్రభాకర్, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, హరికిషన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, బూర్ల సాయినాథ్‌గౌడ్, మైనార్టీ అధ్యక్షులు వాజిద్, నాయకులు గోనె సుదర్శన్‌రెడ్డి, గోనె గోపాల్‌రెడ్డి, గోనె గోవర్ధన్‌రెడ్డి, గోనె జంగారెడ్డి, గోనె దినేష్, పడాల శ్రీనివాస్, అనిఫ్, ఖాజామియా, మహేందర్, మల్లేష్, శ్రీరాం తదితరులు ఉన్నారు.

## దేశాన్ని ఏకం చేసిన గేయం వందేమాతర గీతం

బీజేపీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్( నవంబర్ 24):భారత దేశ స్వాతంత్ర్య పోరాటోద్యమంలో వందేమాతర గీతానికి ఒక సుస్పష్టమైన ప్రత్యేక స్థానం సంపాదించుకుని దేశ ప్రజలను ఏకం చేసిందని మండల బీజేపీ అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి అన్నారు.వందేమాతం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని నోబుల్ హైస్కూల్ విద్యార్థులతో వందేమాతం గీతం ఆలపించడం జరిగింది.కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ భైరు కొండల్‌రెడ్డి,రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చ ఉపాధ్యాక్షులు ఎగ్గిడి సత్తయ్య, నాయకులు పాల్గొని మాట్లాడుతూ...వందేమాతర గీతానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన అదేస్ఫూర్తిని యువతలో శక్తి నింపిందని అన్నారు. జాతీయాభావాలను బలోపేతం చేయడానికి బీజేపీ ప్రతిష్టాత్మకంగా జాతీయ గీతం ఆలపించడానికి పిలుపు నిచ్చిందని అన్నారు.విద్యార్థులు మన దేశ సంస్కృతి సంప్రదాయాలకు పెట్టిన పేరుగా పేరు ప్రతిష్టతలు తీసకరావాలని, దేశ ఔనత్యాన్ని పెంపిందిస్తుంది. కార్యక్రమంలోబీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గౌర ప్రభాకర్,మండల ఉపపాధ్యక్షుడు ఇంద్రకంటి రవీందర్ గౌడ్,ముచ్చర్ల ఎంపీటీసీ బక్క మల్లేష్, యువమోర్చ నాయకులు తాళ్ళ సురదర్శన్, సాయి పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

– ఎస్సై ఎల్ రవీందర్ నాయక్



కొందుర్గు, మేజర్‌న్యూస్(నవంబర్ 24): విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని కొందుర్గు ఎస్సై ఎల్ రవీందర్ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మండలంలో ఉన్న నాలుగు ప్రభుత్వ పాఠశాలలు, రెండు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కొందుర్గు ఉన్నత పాఠశాలకు చెందిన ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు టి మణితేజ, కె శృతి, కె చైతన్య, తెలుగు మీడియం విద్యార్థులు కె సంజన, సి శ్రీవర్ధన్, వై సాయిచరణ్, తెలంగాణ గురుకుల విద్యార్థులు ఆర్ విక్రమ్, కె శివానంద్, బి సాయిభరత్, ఆక్స్‌ఫర్డ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సి హర్షవర్ధన్, ఎన్ నవదీప్, టి హన్సికలు విజేతలుగా నిలిచారు. విజేతలు జిల్లా స్థాయికి పోటీలకు ఎంపికయ్యారని నిర్వాహకులు తెలిపారు. విజేతలకు సర్టిఫికేట్లను అందజేశారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక పరిశీలకులు జి శివారెడ్డి, దోరబాబు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

పంచాయతీ కార్యదర్శి రాజేష్ గౌడ్




కందుకూరు, మేజర్‌న్యూస్( నవంబర్ 24): గ్రామాభివద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పంచాయతీ కార్యదర్శి రాజేష్ గౌడ్ అన్నారు. మండలంలోని నేదునూరు గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సభ నిర్వహించారు. ఇట్టి సభలో గ్రామంలోని సమస్యలు, వచ్చే ఆర్థిక సంవత్సరంలో జగురు ఉపాధిహమీ పనులు గుర్తించడం,అండర్ డ్రైనేజీ,సీసీ రోడ్లు,గ్రామంలో పారిశుద్ధ్య పనుల గురించి ప్రజల సమక్షంలో చర్చించారు.ఉపాధి హామి పథకం ద్వారా స్మశాన వాటికల్లో పిచ్చి మొక్కలు తొలగించడం, నీరు రాని బోర్ బావుల చుట్టూ ఇంకుడు గుంతలు, పొలం లెవలింగ్, పండ్ల తోటలు, గొర్లు,పశువలు షెడ్లు, మినీ పౌల్ట్రీ ఫారలు, లింక్‌రోడ్లకు మట్టి పనుల వంటి పనుల గురించి చర్చిండం జరిదిందని కార్యదర్శి తెలిపారు. కార్యక్రమంలో టీ.ఏ రవికుమార్,మండల ఇందిరమ్మ ఇండ్ల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, మాజీ ఉపసర్పంచ్‌లు గంగుల ప్రభాకర్‌రెడ్డి, బుడ్డిరపు శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ అంకగళ్ల పుష్పదర్శన్,గ్రామ అధ్యక్షుడు బొర్ర సురేష్, సీనియర్ నాయకులు వరికుప్పల బాబు,అంకగల్ల కుమార్, రాజయ్య, యాదయ్య, రాజేందర్‌రెడ్డి, చెన్నయ్య, రవీందర్, అంగన్ వాడీ టీచర్ సుమతి,యశోద,పీల్డ్ అసిస్టెంట్ శెరిగె రాములు, సిబ్బంది మహేందర్, ఖలీల్, లక్ష్మయ్య, జంగయ్య, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చౌదరి గూడెం మండల కేంద్రములోనీ బిసి కాలనీలో డ్రైనేజీకి డంపింగ్ యార్డ్ పనులకు పూజలు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( నవంబరు:24): సోమవారము నాడు ఉదయం మండల కేంద్రము లో నీ బి సి కాలని లో 100 మీటర్ల పొడవతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు పూజలు చేశారు. డంపింగ్ యార్డు కు పనుల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు, పంచాయతీ కార్యదర్శి ఆనంద్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మసూద్, మాజీ ఉప సర్పంచ్ కలిల్ హమాదు, నసిర్ లాలమద్, సలాం, రాఘ వెందర్ గౌడ్, అయుబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 126 ఫిర్యాదులు స్వీకరణ

**: అదనపు కలెక్టర్ రాధికా గుప్తా**

**● తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 24):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 126 ఫిర్యాదులు స్వీకరించినట్టు జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తెలిపారు. డిఆర్ఓ హరిప్రియ, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలతో కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వినతిదారుల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,... ప్రజా సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి, దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపడుతున్న చర్యలను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా అత్యవసరంగా క్లియర్ చేయాలని తెలిపారు.సిఎంఓ ప్రజావాణి పెండింగ్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులపై ఎప్పటికప్పుడు పరిశీలన చేసి, ప్రజల సమస్యలకు న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణకు కీర్తి... కరాటే కిక్స్‌తో రికార్డు సృష్టించిన ఎస్ఎస్కే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఛాంపియన్స్...




**కీసర, మేజర్ న్యూస్ (నవంబర్, 24):** హైదరాబాద్ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రత్యేక కార్యక్రమంలో నాగారం ప్రాంతానికి చెందిన ఎస్ఎస్కే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. కరాటే మావాషి గేర్ కిక్స్‌లో అపూర్వ ప్రతిభతో పాల్గొని రికార్డు స్థాయిలో కిక్స్ కొట్టి లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తమ పేరును నమోదు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మొత్తం 1200 మంది కరాటే విద్యార్థులు 20 నిమిషాల వ్యవధిలో 8,55,400 (ఎనిమిది లక్షల యాభై ఐదు వేల నాలుగు వందలకు పైగా) కిక్స్ కొట్టి రికార్డు సృష్టించారని నిర్వాహకులు తెలిపారు.

ఎస్ఎస్కే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా ఫౌండర్ అండ్ డైరెక్టర్, కరాటే కోచ్ కే. సాయి కిరణ్ మాట్లాడుతూ,..

"మా విద్యార్థులు కఠిన సాధన, క్రమశిక్షణతో ఈ విజయాన్ని సాధించారు. ఇది రాష్ట్రానికి గర్వకారణం" అన్నారు.

ఈ విజయాన్ని అందుకున్న విద్యార్థులను తల్లిదండ్రులు అభినందిస్తూ, భవిష్యత్తులో జాతీయ మరియు అంతర్జాతీయ కరాటే పోటీలలో మరింత రాణించాలని ప్రోత్సహించారు.

# ఓవర్‌లోడ్‌తో అదుపుతప్పిన ట్రిప్పర్ వాహనం..

**● రోడ్డు పక్కన కాలువలో కూలిన ఘటన ● ప్రజల ఆగ్రహం**

మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్, 24):

ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రావల్‌కోల్ గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి ఓవర్‌లోడ్, ఓవర్‌స్పీడ్‌తో దూసుకెళ్తున్న ట్రిప్పర్ వాహనం అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న కాలువలో పడిపోయింది. రాత్రి వేళ రాష్‌డ్రైవింగ్, గుంతల రోడ్డు కారణంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

రావల్‌కోల్ పరిసరాల్లో మూడు ప్రధాన క్వారీలుండటంతో రోజూ వందల సంఖ్యలో ట్రిప్పర్ వాహనాలు కంకర, రోబో సాండ్ రవాణా చేస్తుంటాయి. అయితే వాహన యజమానులు, డ్రైవర్లు అధిక లోడును 50%–%60 టన్నుల వరకు వేసుకుని, అతివేగంతో నడపడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక ట్రిప్పర్‌లో గరిష్ఠంగా 30 టన్నులకే అనుమతి ఉన్నప్పటికీ నిబంధనలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. పలుమార్లు సంబంధిత రవాణా శాఖ, మైనింగ్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితి అదుపు తప్పుతోందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలను అమలు చేయాల్సిన అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరించడం వల్ల ట్రిప్పర్ యజమానులు, క్వారీ యజమానులు నియంత్రణ లేకుండా పోయారని ఆరోపించారు.



**"మరొక ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు?" – ప్రజల ప్రశ్న:**

ఓవర్‌లోడ్ వాహనాలపై కఠిన చర్యలు తీసుకొని, ప్రాణాలకు ముప్పు ఉన్న ఈ రవాణా వ్యవస్థను నియంత్రించాలని తక్షణ చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# తూము కుంటలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



శామీర్ పేట,మేజర్ న్యూస్ (నవంబర్,24): మేడ్చల్ జిల్లా, తూముకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ఎద్దు లక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం వారి స్వగృహంలో అయ్యప్ప మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి విగ్రహానికి పంచామృత అభిషేకం, కుంకుమ చందన, పసుపు, బస్మాభిషేకాలు నిర్వహించారు. అనంతరం మంగళి హారతితో పూజా కార్యక్రమం ముగించారు. స్వాములు, భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ మహా పడిపూజ లో పెద్ద ఎత్తున స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# ఓట్ల కోసమే బతుకమ్మ చీరలా ?

**● స్థానిక ఎన్నకల కోసమా? ● ఇప్పుడేమి పండుగా.?**



మర్పల్లి మేజర్‌న్యూస్ (నవంబర్24)స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్లు దండుకోవాలనే దురుద్దేశంతోనే ఇప్పుడు బతుకమ్మ చీరల పంఫిణి మొదలు పెట్టారంటూ బిఆర్‌యస్ పట్లూర్ గ్రామ కమిటి అధ్యక్షుడు జి.అశోక్ ఆరోపించారు. ఇప్పుడు ఏపండుగలున్నాయనీ బతుకమ్మ చీరల పంపిణి చేస్తూన్నారంటూ ఆయనవిమర్శించారు.లోకల్ బాడి ఎన్నికలు రావడంతోనే ఈ బతుకమ్మ పండుగా జరుపుకుంటూన్నారనీని ఆయన దయ్యు బట్టారు.గత రెండు సంవత్సరాల నుండి ఊరిస్తూఊరిస్తూ నేడు స్థానిక సంస్తల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తూ ఓట్ల రాజకీయం చేస్తూన్నారనీ ఆయన దయ్యుబట్టారు.ఆ చీరల సైతం అందరు మహిళలకు ఇవ్వకుండా డ్వాక్రా గ్రూపు మహిళలలకు ఇవ్వ డం ఎంత వరకు సమంజసమనీ ఆయన ప్రశ్నించారు.ఆరు గ్యారంటీల ఊసేలేదనీ 2500,స్కూటీలు,400 పెన్షన్ ఎక్కడఅనీ ఆయన ప్రశ్నించారురుణ మాఫి, నిరుద్యోగభృతి క్కడనీ ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీకి శిత్తశుద్ధి ఉంటే ఆరు గ్యారంటీలు అమలు చేయమను అంటూ ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్‌యస్ మండల ఉపాధ్యక్షుడు, డి.అశోక్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షఫీ,కేసశ్రీనుఅసీప్ తదితరులు పాల్గోన్నారు.

# మన్నెగూడలో ఎఫ్.ఎల్.ఎన్ శిక్షణ కార్యక్రమం.. పాల్గొన్న ఎంఈఓ సాయి రెడ్డి



**పూడూరు,మేజర్ న్యూస్, (నవంబర్ 24):** విద్యార్థుల నైపుణ్యం మెరుగు పరచడానికి టెక్నాలజీకి కూడిన విద్యను అందించాలని ఎంఈఓ సాయి రెడ్డి పేర్కొన్నారు.సోమవారం మన్నెగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ ఫౌండేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి వినాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని అన్నారు. ఎఫ్.ఎల్.ఎన్ సహకారంతో పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులకు తెలిపారు.శిక్షణ ఫౌండేషన్ మేనేజర్ కాశీనాథ్,సీనియర్ మేటర్ తుల్జప్పలు ఉపాధ్యాయులకు ఉత్సాహభరితమైన సందేశాన్ని ఇచ్చారని వ్యాఖ్యానించారు. అనంతరం ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఆర్పి గాలయ్య,జడ్పీహెచ్ఎస్ మన్నెగూడ ప్రధానో పాధ్యాయులు నర్సింలు,శిక్షణ ఫౌండేషన్ మెంటర్ రాకేష్,అఖిల వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వజ్రేష్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఉప సర్పంచ్ గడ్డం రమేష్



శామీర్ పేట,మేజర్ న్యూస్ (నవంబర్, 24) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన తోటకూర వజ్రేష్ యాదవ్ ను సోమవారం పొన్నాల్ మాజీ ఉప సర్పంచ్ గడ్డం రమేష్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం రమేష్ మాట్లాడుతూ.... వజ్రేషన్న నాయకత్వంలో పార్టీ మరింత అభివృద్ధి చెందాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలని కోరుకుంటున్నాను అని మీరు రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.




# యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ అడుగుజాడల్లో నడవాలి

## ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్24)ః యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ అడుగుజాడల్లో నడవాలని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతి సందర్భంగా, కేంద్ర ప్రభుత్వ మేరా యువ భారత్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ లెవల్ యూనిటీ మార్చ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నేటి యువతకు సర్దార్ పై అవగాహన లేకుండా పోతుందని అన్నారు. ఈ కార్యక్రమాలతో నిజమైన గుర్తింపు వస్తుందని తెలిపారు. తను భారత దేశ ఐఖ్యత కొరకు పాటు పడటం జరిగిందన్నారు. తనకు గుండె ఆపరేషన్ అయిన తర్వాత మొదటి సారిగా వికారాబాద్‌కు రావడం జరిగిందన్నారు. ఇప్పటి నుండి ప్రజలలో నిరంతరం ఉంటానని తెలిపారు. అయితే పార్లమెంట్ వచ్చె నెల 1 నుండి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కావడం జరుగుతుందని తెలిపారు. ఇంకా ఏమైనా వికారాబాద్ సమస్యలను పార్లమెంట్‌లో లేవనెత్తడానికి ఏమైనా ఉంటే తమ కార్యాలయంలో తెలుపాలని తెలిపారు. అదేవిధంగా వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ నాయకులు బలంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ ప్రహ్లాద్‌రావు, పార్టీ నాయకులు వడ్ల నందు, స్థానిక బీజేపి నా



# డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా ముందడుగు

### - ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఘట్‌కేసర్ రూరల్ మేజర్ న్యూస్ (నవంబర్ 24) : రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత తెలంగాణగా నిర్మించేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్సీ, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లిలోని మందడి సురేందర్ రెడ్డి నగర్ కాలనీలో సోమవారం ఆయన డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్‌తో కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన కాప్రా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 14 కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అబ్కారీ శాఖను బలోపేతం చేసే క్రమంలో కొత్త స్టేషన్ లకు స్థలాల కేటాయింపు, భవనాల నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివేదిస్తామని చెప్పారు. డ్రగ్స్ ముఠాలను సమూలంగా నిర్మూలించేందుకు ఎక్సైజ్ వ్యవస్థను మరింత శక్తివంతం చేయాలని సూచించారు. కల్తీ మద్యం, అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, బీ-బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ఎక్సైజ్ సీఐ జూపల్లి రవి, నాయకులు ముల్లి జంగయ్య యాదవ్, బద్దం గోపాల్ రెడ్డి, బొక్క ప్రభాకర్ రెడ్డి, బద్దం కుమార్, అంజి రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రధన గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు 10వేలు విరాళం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 24) : ప్రజల బద్రతకై గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలన్న పోలీసుల పిలుపు మెరకు మండల పరిదిలోని చంద్రధన గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం అద్వర్యంలో సంఘం సభ్యులు సోమవారం తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్‌ను కలిసి చంద్రధన గ్రామంలో సీసీ కెమరాల ఏర్పాటుకు తమ వంతు సహకారంగా 10వేల రూపాలు ఎస్సైకి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలోని దాతలు ముదుకువచ్చి తమ గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించడంతో దొంగతనాలు, అసాంగీక కార్యకలాపాలకు పాల్పడేవారికి త్వర గుర్తించడానికి వీలు కలుగుతుందని, ప్రజల బద్రతకు సీసీకెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో మైసగళ్ళ అనిల్, బంగారిగళ్ళ ప్రవీణ్, మంద గణేష్, మాజీ ఉప సర్పంచ్ సోల్లు సుధాకర్, సౌడం రమేష్, ముస్లి కుమార్, ముస్లి మల్లేష్, మైసగళ్ళ శివ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యం : ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

★ మండల కేంద్రంలో ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ





మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 24) : సంక్షేమ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మహిళలకు ఇందిరా మహిళాశక్తి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందేలా చూడాలని అధికారులకు సూచించారు. మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పావలా వడ్డీకే రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండలంలోని 247 మహిళా సంఘాలకి రూ. 14,44,45 లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ గురునాథ్ రెడ్డి, మంచాల పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, ఎంపీడీవో బాలశంకర్, తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, ఏపీఎం శేఖర్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లక్మలత, నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎడ్మ నరేందర్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్, మాజీ ఎంపీపీ గుండెమోని జయమ్మ, నాయకులు రమాకాంత్ రెడ్డి, గుడిమల్ల చంద్రయ్య, ప్రేమాకర్ రెడ్డి, మంథని శివ యాదవ్, కసరమోని రాజేష్ యాదవ్, సీసీ కృష్ణ, వివోఏలు, వివిధ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

# చెన్గోముల్ గ్రామంలో దారుణం..

### -మిస్సయిన వృద్ధురాలు గోనె సంచిలో శవమై తేలింది..

### -సంఘటన స్థలాన్ని పరిశీలించిన పరిగి సీఐ శ్రీనివాస్ రెడ్డి,చెన్గోముల్ ఎస్సై భరత్ కుమార్ రెడ్డి



పూడూర్, మేజర్ న్యూస్, (నవంబర్ 24): ఈనెల 18న మిస్సయిన వృద్ధురాలు గ్రామంలోనే గోనెసంచులో శవమై కనిపించడంతో గ్రామస్థులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన బేగరి రాములమ్మ (80) ఈనెల 18 తప్పిపోయినట్లు తెలిపారు.తల్లి రాములమ్మ కనిపించకపోవడంతో కుమారుడు నర్సింలు ఈ నెల 21న, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అదే గ్రామానికి చెందిన జమీల్ మియా పాడు పడిన ఇంట్లో నుండి కుళ్ళిన వాసన రావడంతో చుట్టుపక్కల వారు గమనించి కుమారుడైన నర్సింలుకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.గోనె సంచిలో రాములమ్మ కుళ్లిపోయిన స్థితి లో ఉంది. ఆమె మరణం పై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కుమారుడు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మహిళల అభ్యున్నతికి సీఎం కృషి : ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 24)ః మహిళల అభ్యున్నతికి సీఎం రేవంత్‌రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల ఎంపీడీవో కార్యాలయంలో మహిళ సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజాపాలనలో మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి అధిక ప్రాధ్యాన్యత ఇస్తున్నారన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే సీఎం లక్ష్యమన్నారు. ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తామని చెప్పారు. తెలంగాణ ఆడబిడ్డలకు చీర, సారె సంప్రదాయమని, మహిళలను గౌరవించేలా సీఎం రేవంత్‌రెడ్డి చీరల కార్యక్రమం చేపట్టారన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వడ్డీలేని రుణాలు అందించారని తెలిపారు. త్వరలో మహిళలకు రూ.2500 పంపిణీ కార్యక్రమం కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని రామన్నగూడలో పోతిరెడ్డి అనిత, నాగరాజు నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మెన్ ఎలుగంటి మధుసూదనరెడ్డి, ఎంపీడీవో హిమబింధు, చేవెళ్ల, ముడిమ్యాల సోసైటీ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, పెద్దోళ్ల ప్రభాకర్, గుడిమల్కాపూర్ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్, మాజీ సర్పంచులు లావణ్యశంకర్, రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, పడాల ప్రభాకర్, జనార్ధన్‌రెడ్డి, జహంగీర్, నర్సింలు, బీమయ్య, మండల యూత్ అధ్యక్షులు కార్తీక్‌రెడ్డి, మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు జగన్‌గౌడ్, నర్సింలు, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.



# ప్రతి మహిళలకు ఇందిరమ్మ చీర అందచేస్తాం

## • కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి



పెద్దేముల్ మండల మంబాపూర్‌లో
చీరలు పంపిణి చేస్తున్న నారాయణరెడ్డి

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందచేయడం జరుగుతుందని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలంలోని హన్మాపూర్, దుగ్గాపూర్, బుద్దారం, గాజీపూర్, మంబాపూర్, పెద్దేముల్, రుక్మాపూర్, జైరాంతండా (తట్టెపల్లి) ఇందూరుతో పాటు పలు గ్రామాలల్లో నాయకులు ఇందిరమ్మ చీరలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నారాయణరెడి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందచేయడం జరుగుతుందన్నారు. ఆలస్యం అయిన తప్పకుండా అందచేస్తామన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బి య్యం పంపిణి చేయడంతో పాటు చీరలు అందచేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పాలనను ప్రతి ఒక్కరు ఆశిర్వదించాలని కోరారు. ఆర్థిక పరిస్థితి బాగులేకున్న ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యాంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి మహిళ లకు నాణ్యమైన చీరలు అందిచాలని ప్రభుత్వం సంకల్పించిదన్నారు. సీఎం రేవంతురెడ్డి ఏ పథకం తీసుకోచ్చిన అతివలకు పెద్ద పీఠం వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్టారెడ్డి, ప్రకాశం, మైపూస్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి : సిఐటియు డిమాండ్

### "బాలాపూర్ చౌరస్తాలో కార్మికుల నిరసన..."



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 24): బాలాపూర్ చౌరస్తాలో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలపై ఘోర నిరసన వ్యక్తమైంది. కార్మికుల హక్కులను కాలరాస్తూ పెట్టుబడిదారులకు మాత్రమే ప్రయోజనకరంగా ఉన్న ఈ చట్టాలను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు జర్పుల శివప్రచండ అధ్యక్షత వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు దాసరి బాబు, శేఖర్ యాదవ్ తో పాటు సీనియర్ నాయకులు యాదగిరి చారి, నిరంజన్, కిషన్, సత్యం, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు.. ప్రభుత్వ నిర్ణయాలను తీవ్రంగా ఎండగట్టారు.కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం కార్మికుల న్యాయబద్ధ హక్కులను బలహీనపరిచిందని విమర్శించారు. 100 మంది కార్మికులు ఉన్న సంస్థల్లో అమలుచేసే పాత నిబంధనలను సడలించి, 300 మంది వరకు కార్మికులపై పూర్తి నియంత్రణ కంపెనీల చేతుల్లోకి ఇస్తూ యాజమాన్యాలకు పెను ప్రయోజనం కల్పించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న పరిశ్రమల కార్మికుల నుండి పెద్ద పరిశ్రమల వరకు శ్రమదోపిడీకి వీలు కల్పించే విధంగా ఈ కోడ్లు రూపుదిద్దుకున్నాయని, కార్మిక వర్గం తీవ్ర నష్టపోతుందని వారు పేర్కొన్నారు.కార్మికులకు సరైన పని గంటలు, భద్రత, హామీలు ఇతర హక్కులను హరించే ఈ చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలను ఎదుర్కొనేందుకు రాజీ లేకుండా పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లికార్జున్, బురాన్, మురళి, సోమ్లా నాయక్, మోహన్, శీను నాయక్, పెద్ద రాములు, షేక్ మొహమ్మద్ భాష, పాపయ్య, శ్రీనివాస్, సాయిలు, అబ్దుల్ ఖాదీర్, భాషా, నిస్సార్, మహమ్మద్ అహ్మద్, సోను తదితరులు పాల్గొన్నారు.

# అల్మాస్‌గూడ విశాఖ నగర్‌లో రోడ్ అభివృద్ధి పనులు పరిశీలన

### "గ్రావెల్ ఫిల్లింగ్‌తో లింక్ రోడ్‌కు శ్రీకారం.. కాలనీ వాసుల సంతోషం"



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 24): అల్మాస్ గూడ గ్రామ పరిధిలోని 24వ డివిజన్ విశాఖ నగర్ ఫేస్%–%1, రోడ్ నం.2లో గ్రావెల్ ఫిల్లింగ్‌తో రోడ్ అభివృద్ధి పనులు చేపట్టిన నేపథ్యంలో, సోమవారం కాలనీ వాసులతో కలిసి కాంగ్రెస్ ప్రతినిధి నవారు మల్లారెడ్డి అభివృద్ధి పనులను పరిశీలించారు.కాలనీ నుంచి అల్మాస్‌గూడ%–%గుర్రంగూడ మెయిన్ రోడ్‌కు సరళంగా రాకపోకలు సాగేందుకు లింక్ రోడ్ అవసరమని విశాఖ నగర్ వాసులు కోరిన విషయం నాయకుల దృష్టికి రావడంతో, కనీసం గ్రావెల్ ఫిల్లింగ్ చేసి రోడ్ ఫార్మేషన్ చేయాలంటూ బడంగ్‌పేట్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. కమిషనర్ సరస్వతి సానుకూలంగా స్పందించి రూ.3 లక్షల సాధారణ నిధులను మంజూరు చేయడంతో రోడ్ పనులకు శ్రీకారం చుడబడింది. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇప్పటి వరకు అభివృద్ధి అందని కాలనీలకు నిధులు కేటాయించబడుతున్న నేపథ్యంలో, విశాఖ నగర్ రోడ్ అభివృద్ధి పనులు ప్రారంభమవడం పట్ల కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.కాలనీ ప్రజల తరపున సీఎం రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, మహేశ్వరం ఇంచార్జ్ కే.ఎల్.ఆర్., మున్సిపల్ కమిషనర్ సరస్వతి, డీఈ, ఏఈలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సిద్దులు గుప్తా, వెంకట్ రెడ్డి, శివకుమార్, భానుప్రసాద్, సైదులు, రాజు, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ భద్రత హెచ్చరిక - ఏపీకే ఫైళ్ళతో జాగ్రత్త ! ఫోన్ హ్యాకింగ్, డాటా చోరీ ప్రమాదం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ, సైబర్ నేరాల ప్రమాదం కూడా అదే స్థాయిలో పెరుగుతోంది. ముఖ్యంగా మొబైల్ ఫోన్లలో వచ్చే అనుమానాస్పద ఏపీకే ఫైల్స్ విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సైబర్ భద్రతా నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఏపీకే ఫైల్స్‌తో వచ్చే ప్రమాదం: ఎట్టి పరిస్థితులలోనూ 'ఏపీకే' అనే ఎక్స్‌టెన్షన్‌తో వచ్చే ఏ ఫైల్‌ను కూడా ఓపెన్ చేయకూడదు. ఒకవేళ పొరపాటున ఈ ఫైల్స్‌ను ఓపెన్ చేస్తే, మీ ఫోన్లోని ముఖ్యమైన వ్యక్తిగత డాటా మొత్తం చోరీకి గురయ్యే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, సైబర్ నేరస్తులు మీకు తెలియకుండానే మీ ఫోన్‌ను పూర్తిగా రిమోట్‌గా ఆపరేట్ చేసే అవకాశం లభిస్తుంది. దీని ద్వారా:మీ ఫోన్లో ఉన్న మొత్తం డాటా (ఫోటోలు, కాంటాక్టులు, మెసేజ్‌లు) దొంగిలించబడతాయి.మీ బ్యాంక్ ఖాతాలలో ఉన్న డబ్బును దొంగిలిస్తారు. ఉదాహరణకు, ఇలాంటి పేర్లతో వచ్చే ఏపీకే ఫైల్స్ పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలి:ఆర్టీఓ చలాన్.ఏపీకే ఆధార్ ఏపీకే ఫైల్ఎస్.బి.ఐ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) ఏపీకే ఫైల్పీఎం కిసాన్ (ప్రధాన మంత్రి కిసాన్) ఏపీకే ఫైల్యూనియన్ బ్యాంక్ ఏపీకే ఫైల్సీ.ఎస్.ఈ (కామన్ సర్వీస్ సెంటర్) ఏపీకే ఫైల్‌స్టేట్ బ్యాంక్ ఏపీకే ఫైల్ఈ–కేవైసీ ఏపీకే ఫైల్ఇలాంటి ఫైల్స్‌ను ఓపెన్ చేయగానే మీ ఫోన్ హ్యాక్‌కు గురవుతుంది.

# ధారాసింగ్‌కు ఘనంగా సన్మానం

## • పార్టీకి కష్టపడిన వారికి అవకాశాలు తప్పకుండా వస్తాయి • ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి





పెద్దేముల్ మండల మంబాపూర్‌లో దారాసింగ్‌ను సన్మానం చేస్తున్న దృశ్యం

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులుగా నియమితులైన దారాసింగ్‌ను సోమవారం పెద్దేముల్ మండల మంబాపూర్‌లో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కోటపల్లి ఏఎంసీ చైర్మన్ ఆంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, జిల్లా యువనాయకుడు రుద్రారం మహిపాల్‌రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, తాండూరు ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు, తట్టెపల్లి ప్రాథమిక డైరక్టర్ ఉప్పరొ మల్లెశం, మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, ఇందూరు ప్రకాష్, మైపూస్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.పార్టీకి కష్టాపడి పనిచేస్తే తప్పకుండా పదవులు వస్తాయని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించడం అభినందనీయం

## పిన్సిపల్ లక్ష్మికాంత్ రెడ్డి




కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 24) విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించ డం అభినందనీయమని బండవేల్కిచర్ల బాలుర గురుకుల ప్రిన్సిపల్ లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన మల్లఖంబ్ క్రీడలో పాఠశాలకు చెందిన కీర్తన అండర్ 14, మహేష్, అఖిల్ అండర్ 17, హను మంతు అండర్ 19 విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయినిలో జరగబోయే జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మారుమూల ప్రాంతం నుండి జాతీయస్థాయి క్రీడకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# వజ్రేష్ యాదవ్‌కు తుంకి రమేష్ శుభాకాంక్షలు...



శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్, 24):
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా తోటకూర వజ్రేష్ యాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్ సోమవారం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా కలసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని తుంకి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, అలియాబాద్ మాజీ సర్పంచ్ కంటం కృష్ణారెడ్డి, సామల జశ్వంత్ రెడ్డి, మేడి మల్లేష్, అబ్బ గౌని భాస్కర్ గౌడ్, చిలుగుల మల్లేష్, చాట్లపల్లి నర్సింగ్ రావు, ముద్దం ధర్మారెడ్డి, ముద్దం వీరారెడ్డి, తుంకి లక్ష్మయ్య, కుడుముల వెంకటేష్, కొమ్ము వినోద్, మామిండ్ల ప్రవీణ్, వేముల వీరేష్, పిట్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# చౌదరి గూడెం మండలంలో ఇందిరమ్మ ఇండ్లు శరవేగంగా నిర్మాణాలు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( నవంబరు:24): మండల పరిధిలోని అన్ని గ్రామాల లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పెద్ద ఎత్తున నిర్మాణాలు జరుగుతున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు తెలిపారు. సోమవారము నాడు ఉదయం కాసులా బాద్ తండాలో ఇందిరమ్మ ఇళ్లు స్లాబ్ కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మండల పరిధిలోని అన్ని గ్రామాల లో మొదటి విడత మంజూరీ అయినా ఇళ్లు నిర్మాణాలు జరుగుతున్నాయని రాజు తెలిపారు. ప్రజాపాలన లో లబ్ధిదారు లు ఎంతో ఆనందం పడుతున్నారని ఆయన తెలిపారు. మన స్థానిక ఎమ్మెల్యే శంకరన్న చోరువతో మన మండలానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయిరామ్, మాజీ సర్పంచ్, మొకర్ల గోపాల్, మాజీ ఉప సర్పంచ్ ధీమా రాజేష్, కిషన్ నాయక్, ధీమా కృష్ణ, గ్రామకమిటి అధ్యక్షులు మల్లేశ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాపయ్య, ధీమా మల్లేష్, తిరుపతయ్య, మెగ్య నాయక్, వెంకటయ్య, యాదయ్య, చింటు, వెంకటయ్య, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతేప్రభుత్వ లక్ష్యం : నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి







ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 24) మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ , అధికారులతో కలిసి మహిళలకు చీరలు, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకు రూ 15 కోట్ల 55 లక్షల రుణాలను అందజేసినట్లు వారు పేర్కొన్నారు. మహిళల ఆత్మగౌరవాణి ప్రతీక ఇందిరమ్మ మహిళా శక్తి చీరలుఅని ,మహిళల అభివృద్ధి తోనే కుటుంబ అభివృద్ధి సాధ్యమని స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కన్న కలలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకాన్ని మహిళల పేరిట అందిస్తున్నట్లు వారు వివరించారు. మహిళలను మరింత అభివృద్ధి చేసేందుకు పొదుపు సంఘాలను అభివృద్ధి చేస్తున్నట్లు వారు వివరించారు.ఉచిత బస్సు ప్రయాణం తో మహిళలకు నిజమైన స్వాతంత్రం లభించిందన్నారు. పేదలకు గూడు కల్పించాలన్న ఇందిరా గాంధీ కలలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదోడి కి ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, ఉచిత కరెంటు, సోలార్ విద్యుత్ ప్లాంట్లను రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందిస్తున్నట్లు చెప్పారు . రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని ప్రధానంగా మహిళలు వ్యాపారస్తులుగా రాణించే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు, ప్రభుత్వం అందించి చే చీరలను మహిళలు గౌరవంగా భావించి ధరించాలని కోరారు.రాష్టంలో అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం దేశానికి ఆదర్శంగా నిలిచిందని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు చేసేందుకు యోచిస్తున్నట్టు తెలిపారు. ఉచిత కరెంటు అమలు చేసేందుకు ఇతర రాష్ట్రాలు అధ్యయనం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తున్నట్లు చెప్పారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ప్రభుత్వానికి దక్కుతుందని దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో 22 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందని వారు గుర్తు చేశారు. ప్రజలు బాగుంటేనే ప్రభుత్వం బాగుంటుందని అందుకోసం మహిళలు ఆర్థిక ప్రగతి సాధించేందుకు అహర్నిశలు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. గ్రామాల మరింత అభివృద్ధికి స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించి రాష్ట్ర ప్రగతికి పునాదులు వేయాలని, ప్రగతిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మాజీ వైస్ ఎంపీపీ నిట్ట నారాయణ, నాయకులు మానయ్య, పర్వతాలు, శ్రీశైలం, ఖాదర్, మైసయ్య, విజయ్, జగన్, శ్రీకాంత్, ఫరీద్, ప్రసాద్, శ్రీను నాయక్, కృష్ణ నాయక్, ఎంపీడీవో కుసుమ మాధురి, సీఐ జానకిరామ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఎస్సై వెంకటేష్, ఉప తాసిల్దార్ వినోద్, డిపిఎం యాదయ్య, ఏపీఎం నీరజ, సీసీలు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలిబాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం : ఎంపీడీవో కుసుమ మాధురి





ఆమనగల్లు మేజర్ న్యూస్ (నవంబర్ 24 ): విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపీడీవో కుసుమ మాధురి, ఐసిడిఎస్ సిడిపిఓ శాంతి రేఖలు సూచించారు. బాల్యవివాహాలను నిర్మూలించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల విషయంలో జాగ్రత్త పడాలని అన్నారు. సోమవారం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయములో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహల నిర్మూలన పైఅవగహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వివిధ శాఖల అధికారులు హాజరై మాట్లాడుతూ బాలికలు చదువుపై శ్రద్ధ వహించి ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు బాల్య వివాహాలపై రూపొందించిన నాటిక ప్రదర్శనతో అవగాహన కల్పించారు. అనంతరం సి ఐ జానకిరామ్ రెడ్డి సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వివరించారు. అదేవిధంగా డిప్యూటీ తాహసిల్దార్ వినోద్, ఎస్సై వెంకటేష్, లు మాట్లాడుతూ ఆపద సమయంలో టోల్ ఫ్రీ నెంబర్ లకు 1098,100కు సమాచారం చేరవేయాలని చెప్పారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, స్పీచ్, డ్రాయింగ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ స్కూల్ ఎస్ ఓ పద్మ, అంగన్వాడి సూపర్వైజర్ అనిత, తిరుమల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం

- కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి
- బీసీ సంఘం మండల అధ్యక్షులు గుజ్జరి రాఘవేందర్





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 24) : రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచులకు కేటాయించిన బీసీ రిజర్వేషన్ల స్థానాలలో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందని బీసీ సంఘం మండల అధ్యక్షులు గుజ్జరి రాఘవేందర్ అన్నారు. సోమవారం తలకొండపల్లి మండల కేంద్రం సమీపంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీసీ సంఘాల నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుజ్జరి రాఘవేందర్ మాట్లాడుతూ ప్రస్తుతం నిర్వహించే సర్పంచ్ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లలో అనేక గ్రామాలు, మండలాలలో బీసీలకు సరైన న్యాయం చేయలేదని, కొన్ని మండలాల్లో బీసీలకు అసలు రిజర్వేషన్ కేటాయించలేదని మరికొన్ని మండలాల్లో వార్డులు సైతం కేటాయించలేదని ఆయన విమర్శించారు. తలకొండపల్లి మండలంలో జనరల్ స్థానాలు: బల్సులపల్లి తాండ, చీపునుంతల, దేవుని పడకల్, ఖానాపూర్, ఎడకల్, వెంకటాపూర్, మహిళలకు కేటాయించగా, లింగరావుపల్లి, మాదాయ పల్లి, తలకొండపల్లి, వీరన్న పల్లి, వెంకట్రావుపేట, వెంకటాపూర్ తండా, జనరల్ కేటాయించారు. బీసీ స్థానాలు: చౌదర్ పల్లి, రాంపూర్ మహిళలకు కేటాయించగా, చుక్కాపూర్, జూలపల్లి స్థానాలను బీసీ జనరల్ కేటాయించారు. ఎస్సీ స్థానాలు: అంతారం, చంద్రధన, వెల్జాల్ స్థానాలను మహిళలకు కేటాయించగా, మెదక్ పల్లి, జంగారెడ్డిపల్లి, గట్టు ఇప్పలపల్లి ఎస్సీ జనరల్ కేటాయించారు. ఎస్టీ స్థానాలు: చెన్నారం, గడ్డమీది తాండ, హర్యానాయక్ తాండ, కోరింతకుంట తాండా, తుమ్మలకుంట తాండ, స్థానాలను మహిళలకు కేటాయించగా, గౌరీపల్లి, పడమటి తాండ, పాతకోట తాండ, పూల్ సింగ్ తాండ, పెద్దూరు తాండ స్థానాలను ఎస్టీ జరనల్ రిజర్వేషన్లు ఖరారు చేయగా కాగా మండలంలో జరిగిన గత ఎన్నికల్లో బీసీలకు 6స్థానాలు కేటాయించగా,ప్రస్తుతం 4 స్థానాలకే బీసీ రిజర్వేషన్లు పరిమితం కావడం పట్ల, ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించి బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ మోసానికి గురిచేసిందని ఆయన అన్నారు. ఇటీవల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలను నమ్మించే ప్రయత్నం చేశాడని, చట్టబద్ధంగా రిజర్వేషన్ సాధించే వరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రిజర్వేషన్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు జోలం వెంకటయ్య, గుండ్రాతి లింగం గౌడ్, వెంకట్రావుపేట్ మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, గౌడ సంఘం మండల అధ్యక్షులు బాల కుమార్ గౌడ్, నాయకులు దేవేందర్ ,అంజయ్య, విష్ణు, రఘు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పమాలధారణ పరమ పవిత్రం

★ధర్మశాస్త్ర మహాపాదయాత్ర 15వ రోజున అయ్యప్ప మాలధారణ భక్తులకు మాజీ ఉపసర్పంచ్ కాట్న శేఖర్ అన్నప్రసాద వితరణ





నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 24): నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామం నుండి శబరికి ధర్మశాస్త్ర మాహాపాదయాత్రగా తరలిన అయ్యప్ప మాలధారణ భక్తులకు సోమవారం నర్సప్పగూడ మాజీ ఉపసర్పంచ్ కాట్న శేఖర్ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు మహాపాదయాత్ర 15వ రోజుకు చేరడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ మాజీ ఉపసర్పంచ్ పాదయాత్ర చేపట్టిన మాలధారణ గురుస్వాములు, భక్తులను అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 41 రోజులపాటు నిష్టనియమాలతో చేపట్టే అయ్యప్ప మాలధారణ పరమ పవిత్రమైనదన్నారు. సమాజ అభ్యుధయాన్ని కాంక్షించి ప్రతియేటా మాలధారణ చేపట్టే భక్తులకు తనవంతు సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సప్పగూడతో పాటు మండలంలోని వివిధ గ్రామాల అయ్యప్ప మాలధారణ గురుస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## నాదర్గుల్లో కొత్త అనంత కన్వెన్షన్ హాల్ ప్రారంభం

బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 24):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాదర్గల్ లో నూతనంగా నిర్మించిన అనంత కన్వెన్షన్ హాల్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించారు.ప్రారంభోత్సవ వేడుకలో స్థానిక ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా అతిథులు ప్రాంత ప్రజలకు మరిన్ని సౌకర్యాలు, సేవలందించే కేంద్రంగా ఈ కాన్వెన్షన్ హాల్ నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, కొలను తిరుపతి రెడ్డి, మర్రి హన్మంత్ రెడ్డి, బొల్లపల్లి కుమార్, వంగేటి కొండల్ రెడ్డి, తూళ్ళ నరహరి గౌడ్, మల్లారెడ్డి, మురళి మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి – ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ

▶▶ ఇందిరా మహిళా శక్తి చీరలు మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక ▶▶ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి







తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 24): మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి అని ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్ర సమీపంలోని దేవకి గార్డెన్ లో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను సోమవారం కల్వ కుర్తి శాసనసభ్యులు కసి రెడ్డి నారాయణరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుంది అని అన్నారు. తలకొండపల్లి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చి దిద్దుతాను అని తెలిపారు. త్వరలోనే వెల్జాల గ్రామానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేస్తున్నామని తెలియజేయడం జరిగింది. 11 సంవత్సరాలు దేశ ప్రధానిగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, భూములు పంచడంతోపాటు అనేక సంస్కరణలు చేపట్టిన ఉక్కు మహిళ, మాజీ ప్రధాని భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ పేరుపైన తెలంగాణలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలను తెలంగాణ ప్రజా ప్రభుత్వం అందజేస్తుంది అని తెలిపారు. తెలంగాణ ఆడపడుచులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారె కానుక అందజేసినందుకు ఆనకు ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు మహిళల పేరిట ఇస్తున్నామన్నారు. ప్రతి ప్రభుత్వ పథకాలలో మహిళలుకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిర మహిళా శక్తి ఈరలు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అమన్ గల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యటా గీత ముదిరాజ్, పి.పి.సి సభ్యులు అయిల్ శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డొకురి ప్రభాకర్ రెడ్డి, పిసిసి కిసాన్ సెల్ కార్యదర్శి డి .మోహన్ రెడ్డి,సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘల అధ్యక్షులు, అధికారులు, మహిళ సోదరీమణులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## నందివనపర్తిలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**రాబోవు సర్పంచ్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : రాచర్ల వెంకటేశ్వర్లు**



యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 24): యాచారం మండల కేంద్రంలోని నంది వనపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం గ్రామ శాఖ అధ్యక్షుడు నెర్ర శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాచర్ల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ... జై కాంగ్రెస్ నినాదాలతో సభను ప్రారంభిస్తూ రాబోవు సర్పంచ్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త శక్తికి మించి పని చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గ్యారంటీ లతోపాటు పేద ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, మహిళల కోసం ప్రత్యేకమైన పథకాలు రూపొందించి మహిళా అభివృద్ధి కోసం కృషి చేస్తుందని పేర్కొంటూ, అన్ని పథకాల అమలు ప్రజలకు అర్థమయ్యేలా తెలుపాలని కార్యకర్తలతో చర్చించారు. పార్టీలో అభ్యర్థులుగా నిల్చునే ఆశావాహులు సమన్వయంతో మెలగాలని, పార్టీ ఆదేశాలకు కట్టుబడి ఉండాలని, పార్టీ ముందు భవిష్యత్తు కోసం, జనాధారణలో పేరు వినిపిస్తూ, గెలుపు కోసం శాయ శక్తుల ప్రయత్నం చేస్తూ, ముందు తరాల కోసం ఆలోచన సరళి ఉన్న అభ్యర్థిని ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, మూడేడ్ల వెంకట్ రెడ్డి, కంబాలపల్లి మల్లారెడ్డి, కే జోగి రెడ్డి, నెర్ర బాషా,గడల మల్లయ్య, ఆశావాహులైన పంది రాములు, కే యాదగిరి, ఏం యాదగిరి, గోరటి వెంకటేశం, టి రవి, పంది సుధాకర్, బండి అలెగ్జాండర్,ఎండీ సాహెద్, సాజిత్, పంది జయరాజ్, తెలుగమల్ల ప్రవీణ్ కుమార్ ,నూకం మహేందర్, పెరుమాండ్ల రమేష్, ముచర్ల జంగయ్య, మల్లెపల్లి ప్రభాకర్, ఎంజాల ఈశ్వరయ్య, ముచర్ల పెద్ద జంగయ్య, కొండాపురం జంగయ్య, సామ రాములు, సైతాన్ మల్లేష్, ఎడ్ల జంగయ్య, మేకం శ్యామలీల, మరాఠి నరసింహ, పెరుమాళ్ల జగన్, కాళ్ల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం మా లక్ష్యం...

▶▶ పేద ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తున్నాం, ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తున్నాం ▶▶ గత ప్రభుత్వం లక్షల కోట్లు దోచుకుంది, ప్రజలను అప్పులపాలు చేసింది

▶▶ ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగా రెడ్డి



యాచారం, మేజర్ న్యూస్ ( నవంబర్ 24): మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి అన్న నినాదం తో, ఇందిరా మహిళా శక్తి పేరుతో గ్రామాల్లోని మహిళలకు చీరల పంపిణీ మహోత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు యాచారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల అభివృద్ధి ఎలా జరిగిందో నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అదే విధంగా అభివృద్ధి చేస్తుందని అన్నారు. నాటి ఆంధ్రప్రదేశ్ పాలనలో

తెలంగాణ ప్రజలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని గమనించి తెలుసుకున్న సోనియాగాంధీ 12 ఏళ్ల కింద తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధి కోసం తెలంగాణ ఇస్తే, గత ప్రభుత్వం లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకోవడమే కాకుండా, తెలంగాణ ప్రజల ప్రతి ఒక్కరిపై అప్పు భారాన్ని నెట్టిందని పేర్కొన్నారు. ప్రజాపాలనలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని, హామీ ఇచ్చిన ప్రతి పథకాన్ని అమలు చేస్తున్నారని, రాబోయే మూడేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలను మహిళలకు ప్రవేశపెట్టి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళా సంఘాలకు ఒక కోటి రెండు లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు.గతంలో కన్నా నాణ్యమైన చీరలను కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇస్తుందని తెలిపారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చినట్లు, ఇంకా అర్హులు ఉంటే మరో విడతలో ఇళ్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. పదేళ్లుగా పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులతో పాటు, ఎంతోమంది పేద ప్రజలకు రేషన్ కార్డులు పంపిణీ చేశామని తెలిపారు. ప్రతి ఏటా పథకాలను పునరుద్ధరిస్తూ అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి,డైరెక్టర్ మస్కు నరసింహ,ఎంపీడీవో రాధారాణి,డిపిఎం లీలా కుమారి,ఎపిఎం రవీందర్, సిసిలు గణేష్,రాజు,మండల సమైక్య కార్యదర్శి మస్కు లక్ష్మమ్మ , కాంగ్రెస్ నాయకులు రాచర్ల వెంకటేశ్వర్లు,బిలకంటి శేఖర్ రెడ్డి, కే శ్రీనివాస్ రెడ్డి, అరవింద్ నాయక్,వివోలు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పిత్తాశయం చిట్లిపోయినా అనేక వ్యాధులు ఉన్నా కేర్ వైద్యుల లాపరోస్కోపిక్ నైపుణ్యంతో 72 ఏళ్ల వృద్ధురాలికి దక్కిన ప్రాణం

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మలక్ పేట కేర్ హాస్పి టల్స్‌లో నల్గొండకు చెందిన 72 ఏళ్ల వృద్ధురాలు ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నప్పటికీ, అధిక రిస్క్ తో కూడిన లాపరోస్కోపిక్ పిత్తాశయ శస్త్రచి కిత్సను విజయ వంతంగా నిర్వ హించారు. ఉదరం కుడివైపు ఎగువన తీవ్రమైన నొప్పి హైపర్ టెన్షన్ తో అత్యవసరంగా ఆస్పత్రికి చేరుకున్న ఆమెను వైద్యులు సమయానికి చికిత్స చేసి ప్రాణాలను కాపాడారు.

మొదట ఆమెకు మరో ఆసుపత్రిలో చికిత్స అందించారు. అక్కడ పరీక్షల్లో పిత్తాశయం చిట్లి, తీవ్రమైన కాలిక్యులస్ కోలిసిస్టిటిస్ ఉన్నట్టు గుర్తించారు. వెంటనే యాంటీబయాటిక్స్ మరియు ఐనోట్రోపిక్ సపోర్ట్ ప్రారంభించారు. ఇక ఆమెకు కరోనరీ ఆర్టరీ డిసీజ్, మునుపటి స్ట్రోక్ , దీర్ఘకాలిక మూత్రపిండాల వైఫల్యం, షుగర్, హై బీపీ ఉండటం, అలాగే నిరంతర యాంటీ ప్లేట్‌లెట్ మందులు తీసుకుంటుండటం వంటి అనేక కో దీర్ఘకాలిక వ్యాధులు ఉండటంతో పరిస్థితి మరింత క్లిష్టమైంది. ఈ కారణంగా రక్తస్రావం మరియు శస్త్రచికిత్సలో సమస్యలు వచ్చే ప్రమాదం కూడా చాలా ఎక్కువగా ఉంది.ఆమె ఆరోగ్యం వేగంగా క్షీణించడంతో, మెరుగైన మరియు అధునాతన చికిత్స కోసం ఆమెను కేర్ హాస్పిటల్స్‌కు తరలించారు.

## బాల్యవివాహం చట్ట రీత్యా నేరం.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యతిరేకించాలి

**"జెడ్పీహెచ్ఎస్ నాదర్గూడలో 'బేటీ బచావో - బేటీ పడావో' అవగాహన కార్యక్రమం"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 24):
బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బేటీ బచావో – బేటీ పడావో' కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్ఞానకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. బాల్యవివాహాలను అరికట్టడం, ఆడపిల్లల విద్యాభివృద్ధిపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా హెడ్మాస్టర్, సూపర్వైజర్ మాట్లాడుతూ...ఆడపిల్లలకు 18 ఏళ్లు నిండకముందు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి కేసులు జరగకుండా ప్రతి వ్యక్తి బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఆడపిల్లలు శారీరకంగా, మానసికంగా, సామాజికంగా దృఢంగా ఎదగాలంటే సమాన హక్కులు, మంచి విద్య అనివార్యమని వారు అన్నారు.సమాజంలో ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చూడాలి, వారికి ఉన్నత విద్యను అందించి భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములుగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. బాల్యవివాహాలు కుటుంబాలే కాక సమాజానికే నష్టమని, వాటిని నిర్మూలించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, అంగన్వాడీ టీచర్లు కే. కవిత, కే. సునిత, సీ. కల్పలత, మాణిక్యమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.